


## సూచనలు

- చనిపోయిన మొక్కలను తొలగించి కాల్చి వేసి, భూమికి సూర్యరశ్మి సోకునట్లు చేయడం వలన భూమిలోపల శిలీంధ్రం చాలా వరకు నాశనమగును.
- వ్యాధి సోకిన ప్రదేశంలో మొక్కలను తిరిగి నాటునప్పుడు 0.4% రాట్‌ఫిక్స్ ద్రావణంలో 20 నిముషాల పాటు ఉంచి నాటుకోవాలి.
- వ్యాప్తిని నిరోధించడానికి, వ్యాధి సోకిన మొక్క చుట్టు ఉన్న మొక్కలకు కూడా రాట్‌ఫిక్స్ ద్రావణాన్ని వేయాలి.
- వ్యాధి ప్రారంభదశలో, అనగా ఆకులు ఎండి పోయి రాలునప్పుడే రాట్‌ఫిక్స్ ద్రావణాన్ని వాడాలి.
- రాట్‌ఫిక్స్ ద్రావణం వేసిన 2-3 రోజుల తర్వాత మొక్కలకు నీరందించాలి.
- అవసరమనుకుంటే 30 రోజుల తర్వాత మరో సారి రాట్‌ఫిక్స్‌ని వాడాలి.
- భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచడానికి ఎరువులు లేదా కంపోస్ట్‌ను తగిన మోతాదులో వేసుకోవాలి.
- వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి భూమిలో తేమ శాతం 40% కంటే ఎక్కువ ఉండునట్లుగా చూడాలి.
- కొత్తగా తోటలు నాటుకునేటప్పుడు, భూమిని లోతుగా దున్ని సూర్యరశ్మి ప్రసరించేలా చూడాలి.

## ముందు జాగ్రత్త

- రాట్‌ఫిక్స్‌ను గాలి చొరబడని సంచుల్లో లేక డబ్బాలలో నిల్వ చేయాలి
- పిల్లలకు, జంతువులకు దూరంగా ఉంచాలి.
- రాట్‌ఫిక్స్‌కు సూర్యరశ్మి తగలకుండా సంచులలో చీకటి ప్రదేశాల్లో ఉంచాలి




ప్రతీష్ కుమార్, పి.ఎం.
రాజశేఖర్, కె.
శివప్రసాద్, వి.

నిర్దేశకులు
కేంద్ర పట్టు పరిశోధనా మరియు శిక్షణాలయం
కేంద్ర పట్టు మండళి, జౌళి మంత్రిత్వశాఖ,
భారత ప్రభుత్వం, శ్రీరామపుర
మైసూరు - 570 008
Tel : 0821-2362757, 2362406 Fax : 0821-2362845
Web : www.csrtimys.res.in E-mail : csrtimys.csb@nic.in

# రాట్ ఫిక్స్

## మల్బరీలో వేరు కుళ్ళు రోగము నియంత్రించడానికి విస్తృత ప్రభావము గల ఔషధము




కేంద్ర పట్టు పరిశోధనా మరియు శిక్షణాలయం
కేంద్ర పట్టు మండళి, జౌళి మంత్రిత్వశాఖ,
భారత ప్రభుత్వం, శ్రీరామపుర
మైసూరు - 570 008


Copies: 1500 February 2018 Design & Layout: J. Justin Kumar

## వేరు కుళ్ళు రోగం

మల్బరీ పెంపకంలో వేరు కుళ్ళు రోగమన్నది చాలా తీవ్రమైన వ్యాధి. ఈ వ్యాధి అన్ని ఋతువులలో సంక్రమిస్తూ మల్బరీ తోటలు గల అన్ని ప్రాంతాలకూ విస్తరించి ఉంది. ఫ్యూసేరియం సొలాని, ఫ్యూసేరియం ఆక్సిస్పోరం, రైజోక్టోనియా బటాటికోలా మరియు బోట్రియోడిప్లోడియా థియోబ్రోమే వంటి శిలీంధ్రాలు వేరు కుళ్ళు రోగానికి ముఖ్యకారణాలు.

## వ్యాధి లక్షణాలు

- మల్బరీ మొక్క హటాత్తుగా ఎండి పోతూ, ఆకులు రాలుతూ వుంటాయి.
- వేరు కుళ్ళిపోయి మొక్క చనిపోవును.
- ఈ రోగం వలన 30% వరకు మొక్కలు చనిపోయి, దాదాపుగా 14% వరకు దిగుబడి తగ్గును.
- 30-35$^{0}$ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత, మరియు 40% కంటే తక్కువ తేమశాతంగల నేలల్లో ఈ వ్యాధి త్వరగా విస్తరించును.



- ప్రారంభంలో అక్కడక్కడ కొన్ని మొక్కల్లో ఈ వ్యాధి సోకి, వ్యాధి వ్యాప్తికి కారకాలుగా మారి, ఎక్కువ మొక్కలు చనిపోవడానికి దారి తీయును.
- వ్యాధికారకజీవి మల్బరిమొక్క వేరు వ్యవస్థలోకి చేరి, నివాసము ఏర్పరుచుకుని వేరు బెరడునందు అనేకమైన నల్లటి స్పోర్‌లను పెంపొందించును.
- వేరువ్యవస్థ చుట్టూ ఉన్న బెరడు (పట్టు/పొర) పొడి బారడం ప్రారంభమైన తర్వాత వేరు వ్యవస్థని నిర్వీర్యం చేస్తూ కుళ్ళింప చేయును.
- వ్యాధి సంక్రమించిన మొక్కలను భూమి నుండి సులభంగా లాగివేయవచ్చును.

## రాట్‌ఫిక్స్ వినియోగించు విధానం



మొక్కను భూమికి 30 సెం.మీ. ఎత్తులో కత్తిరించాలి



మొక్క చుట్టు 20-30 సెం.మీ.ల మట్టిని తవ్వి బేసిన్ తీయాలి



10 గ్రాముల రాట్‌ఫిక్స్‌ని 2 లీటర్ల నీటిలో కలపాలి.



2 లీటర్ల రాట్‌ఫిక్స్ ద్రావణాన్ని మొక్క తడిచేటట్టుగా పై నుండి పోయాలి



వెంటనే గాలి చొరబడకుండా పాదుచుట్టు మట్టిని కప్పాలి.



పాదుచుట్టు మట్టిని కప్పి బాగా అధమాలి

## ఉపయోగాలు

- విస్తృత పరిధిగల మిశ్రమము, పర్యావరణ మిత్ర మరియు వేరుకుళ్ళు రోగ కారకాలయిన అన్ని శిలీంధ్రాలపై ప్రతిభావంతంగా పనిచేయును.
- వ్యాధి సోకిన ప్రారంభదశలో వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నియంత్రించ వచ్చును.
- ఈ మిశ్రమమందు 89.5% పర్యావరణానుకూల సేంద్రియ పదార్థము, మరియు 8% సేంద్రీయ రసాయన పదార్థములు కలవు.
- తక్కువ ఖర్చుతో వ్యాధిని నియంత్రించవచ్చును.
- భూమిలోపల మేలు కలిగించు రైతు మిత్ర సూక్ష్మజీవులకు (రైజోబియం) ఎలాంటి హాని కలిగించదు.
- పట్టుపురుగుల పెంపకంపై ఎలాంటి ప్రతికూల ప్రభావము ఉండదు
- మిశ్రమం యొక్క జీవిత కాలం రెండు సంవత్సరములుగా వుంటుంది.